మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

మే, 2025 సంపుటి 14 , సంచిక 12

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc





ASBL LANDMARK
THE GREAT
UPGRADE
6.6 Sprawling Acres
G+19 & 20 Floors
3, 3.5, 4 BHKs
*Artistic Representation
CLUBHOUSE
to House is your NEW and improved
LIFESTYLE
Designed to give you more amenities per flat, with 35+ Amenities to cater to your every want. Including - Temple and Cultural Workshop, Party Halls and a Panchatantra Kids play area and many more...
0 ZERO BURDEN OFFER!
Where we reimburse your monthly Home Loan interest!
₹2.4 Cr
ONWARDS
Scan this QR to enjoy the great upgrade!
*T&C Apply
asbl.in/landmark
080 452 48944
TG RERA: P02200008770
Building Permit No: 2527/GHMC/KPL/2024-BP
A project by Kleitos Ventures Pvt Ltd (A subsidiary of Ashoka Builders India Pvt Ltd)




మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

మే, 2025 సంపుటి 14 , సంచిక 12

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc







మోదీ సౌదీ పర్యటన విజయవంతం 4వ పేజీలో...




అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన విజయవంతం 4వ పేజీలో...




టాంటెక్స్ "నెలనెల తెలుగువెన్నెల", తెలుగు సాహిత్య వేదిక 213వ సాహిత్య సదస్సు విజయవంతం 15వ పేజీలో...



ఘనంగా 72వ మిస్ వరల్డ్ పోటీలు 8వ పేజీలో...



'శుభం' హీరోయిన్‌గా శ్రేయ కొంతం 17వ పేజీలో...




'చంద్రబాబు' 75వ జన్మదిన వేడుకలు 11వ పేజీలో...



## అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన విజయవంతం

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారత్ పర్యటన విజయవంతంగా ముగిసింది. భార్య ఉషా వాన్స్, పిల్లలతో కలిసి ఢిల్లీలో ఈ సందర్భంగా వారికి ఘన స్వాగతం లభించింది. వారు నాలుగు రోజుల పాటు భారత్‌లో పర్యటించారు. తన పర్యటనలో భాగంగా జేడీ వాన్స్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తో భేటీ అయ్యారు. భారత్ -అమెరికా సంబంధాలను బలోపేతం చేసే మార్గాలపై ఇరువురూ చర్చించారు.

ఈ పర్యటనలో జేడా వాన్స్ ఫ్యామిలీ రాజస్థాన్ జైపూర్, ఆగ్రా లోని తాజ్ మహల్ సందర్శించారు ఏప్రిల్ 24వ తేదీన తమ పర్యటనను ముగించుకుని వాషింగ్టన్ డీసీకి బయల్దేరి వెళ వెళ్లారు రెండు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్న క్రమంలో ఉపాధ్యక్షుడి భారత పర్యటన ఆసక్తికరంగా సాగింది. ఇక ఉషా వాన్స్ సెకండ్ లేడీ హోదాలో తొలిసారి భారత్‌కు వచ్చారు. ఆమె తల్లిదండ్రులు క్రిష్ చిలుకూరి, లక్ష్మీ చిలుకూరి 1970 చివరలో భారత్ నుంచి అమెరికాకు వెళ్లిపోయిన విషయం తెలిసిందే. ఉషా వాన్స్ అక్కడే జన్మించారు.



## మోదీ సౌదీ పర్యటన విజయవంతం

భారత ప్రధాని నరేంద్రమోదీ ఇటీవలి సౌదీ అరేబియా పర్యటన విజయవంతమైంది. సౌదీ యువరాజు మొహమ్మద్ బిన్ సల్మాన్ ఆహ్వానం మేరకు ఆయన సౌదీలో పర్యటించారు. మోదీ విమానం సౌదీ గగనతలంలోకి ప్రవేశించగానే రాయల్ సౌదీ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఆరు ఎఫ్ – 15 ఫైటర్ జెట్లు ఎస్కార్ట్‌గా నిలవడం విశేషం. మోదీకి లభించిన అపూర్వ ఆహ్వానం భారత్ – సౌదీ అరేబియా మధ్య బలపడుతున్న రక్షణ సహకారానికి ప్రతీక అని భారత విదేశాంగశాఖ పేర్కొంది. ఎయిర్‌పోర్టు నుంచి బస చేసే హోటల్‌కు చేరుకున్న మోదీకి సంప్రదాయ స్వాగతం లభించింది. సౌదీ గాయకుడు హాషీం అబ్బాస్ 'ఆయే వతన్ మేరే ఆబాద్ రాహే తూ' హిందీ పాటను చక్కగా ఆలపించారు. మోదీ చప్పట్లతో ఆ గాయకుడిని అభినందించారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రవాస భారతీయులతో ఆప్యాయంగా మాట్లాడారు. 2025 ఏప్రిల్ 22న జెడ్డాలో జరిగిన భారత్ సౌదీ అరేబియా వ్యూహాత్మక భాగస్వామ్య మండలి (ఎస్పీసీ) నాయకుల రెండో సమావేశానికి భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్, ప్రధానమంత్రి ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్ అధ్యక్షత వహించారు. మండలి ఎస్పీసీ ఆధీనంలోని రాజకీయ, రక్షణ, భద్రతా, వాణిజ్య, పెట్టుబడి, ఇంధనం, సాంకేతిక, వ్యవసాయం, సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలకు సంబంధించిన వివిధ కమిటీలు, ఉపకమిటీలు, వర్కింగ్ గ్రూపుల పనితీరును కౌన్సిల్ సమీక్షించింది. చర్చల అనంతరం ఇరువురు నేతలు మినిట్స్ పై సంతకాలు చేశారు. గత కొన్ని సంవత్సరాల్లో సంయుక్త విన్యాసాలు, శిక్షణ కార్యక్రమాలు రక్షణ రంగంలో సహకారం లాంటి అంశాలలో రక్షణ భాగస్వామ్యం మరింత బలోపేతమయిన నేపథ్యంలో, ఎస్పీసీ కింద రక్షణ సహకారంపై కొత్త మంత్రిత్వ స్థాయి ఏర్పాటు చేయాలని కౌన్సిల్ నిర్ణయించింది. ఇటీవలి సంవత్సరాల్లో గణనీయమైన వేగంతో అభివృద్ధి చెందిన సాంస్కృతిక, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ఎస్పీసీ కింద పర్యాటక, సాంస్కృతిక సహకార మంత్రిత్వ కమిటీని కొత్తగా ఏర్పాటు చేయాలని కూడా కౌన్సిల్ నిర్ణయించింది.
















SUMADHURA®
BUILDING PERMIT No. 1/C20/01241/2021 (GHMC - NANAKRAMGUDA)
TG RERA No. P02400003072
Website: rera.telangana.gov.in
CONGRATULATIONS!
You've got an Offer Letter from LIFE.
Package: Infinite LPA (Life Per Annum)
Luxury 3 & 4 BHK Residences at Financial District
Project completion by DECEMBER 2025
THE OLYMPUS
LIVE EXCEPTIONALLY
STARTS FROM
₹2.26 Cr.
SUMADHURA'S
GARDENS by the BROOK
HMDA No. P1 G1/BP/TPS/570/2022, P2 G1/BP/TPS/2171/2023
TG RERA No. P024000004411/7022 (P1/P2)
Website: rera.telangana.gov.in
Move into the Garden of Magnificence in <6 Months.
On NH 44, 10 mins from Airport | 20 min to Financial District
2 & 2.5 BHK Flats
₹89.95L Onwards*
Location
Rajendra Nagar
MOVE IN BY
SEPT 25
MOVE IN BY
CALL TO BOOK SITE VISIT 940 389 4440
*T&C APPLY

మహా సిటీ
RNI APTEL/2010/34498
Voume:14 May : 2025 Issue:12

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44

# ఆపరేషన్ సింధూర్

## పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకున్న భారత్
## పెద్దన్న జోక్యంతో ఇండియా – పాక్ కాల్పుల విరమణ






అమెరికా పాక్‌కు ఇచ్చిన సూచనను భారత్ పాటిస్తూ ప్రపంచానికి మరోసారి పాక్ దుష్ట వైఖరి చాటి చెప్పాలని ఆలోచిస్తోందా అన్న చర్చ అయితే సాగుతోంది. నిజానికి పాక్ కి ఈ కాల్పుల నిలుపుదలలు తెలియవు, ఆ దేశం దాని చేతిలో లేదు. అదొక ఉన్మాద దేశం. అందువల్ల పాక్ బరితెగింపు అన్నది తొందరలో బయటపడుతుంది. గత కొన్ని రోజులుగా భారత్ – పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు చల్లబడుతున్నట్లు ఇరు దేశాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అంగీకారం కుదిరినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖలు ప్రకటించాయి. అనంతరం పాక్ ప్రధాని స్పందించారు. పహల్గాం ఉగ్రదాడితో మొదలైన భారత్ – పాక్ మధ్య ఉద్రిక్త వాతావరణం 'ఆపరేషన్ సిందూర్' తో మరింత వేడెక్కింది.. ఈ క్రమంలో రెండు, మూడు రోజులు యుద్ధ వాతావరణం కొనసాగింది. అయితే అది కాస్త అమెరికా దౌత్యంతో చల్లబడింది! ఈ సమయంలో ఈ అంగీకారం కాల్పుల విరమణ వరకేనా అనే చర్చ మొదలైంది. అవును.. భారత్ – పాక్ ఒప్పందం కాల్పుల విరమణవరకేనా.. లేక, పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత తీసుకున్న దౌత్యపరమైన నిర్ణయాల విషయంలో కూడానా అనే చర్చ తెరపైకి వచ్చింది. ప్రధానంగా సింధూ నదీజలాల ఒప్పందం రద్దు రద్దయ్యే విషయంపైనా కూడానా అనే సందేహాలు తెరపైకి వచ్చాయి. ఈ సమయంలో పాక్ ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు

పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్... భారతదేశంతో ఉద్రిక్తతలను తగ్గించడంలో సహాయం చేసినందుకు డొనాల్డ్ ట్రంప్, సౌదీ అరేబియా, యూఏఈ, ఇరాన్, టర్కీ, ఇతరులకు కృతజ్ఞులు అని అన్నారు. చైనా గురించి ప్రత్యేకంగా ప్రస్థావిస్తూ... పాకిస్థాన్ కు 'అత్యంత విశ్వసనీయ స్నేహితుడు' అని పిలిచారు. ఈ క్రమంలోనే... పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకున్న కీలకమైన నిర్ణయాల్లో ఒకటైన సింధూ జలాల ఒప్పందం గురించి ప్రస్థావించారు పాక్ ప్రధాని. ఇందులో భాగంగా... సింధూ జలాల ఒప్పందానికి సంబంధించిన విషయాలలో కూడా అంతర్జాతీయ సమాజం చురుకుగా పాల్గొంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ పాక్ దేశాల ఉన్నత స్థాయి దౌత్య చర్చల్లో వీసాల పునరుద్ధరణ, సింధూ నదీజలాల ఒప్పందంపై చేసిన సస్పెన్షన్ ను ఎత్తివేయడంతో పాటు ఇరు దేశాల మధ్య వాణిజ్యం పునఃప్రారంభం వంటి విషయాలపైనా క్లారిటీ రావొచ్చని అంటున్నారు. ఇక ఈ నెల 12న జరిగే చర్చలలో భారత్ పాక్ ముందు చాలా ప్రతిపాదనలు డిమాండ్లు పెట్టబోతోంది అని అంటున్నారు. ఉగ్ర మూకలను మొత్తం లేకుండా నిర్మూలించాలి. ఉగ్ర పోస్టులను క్యాంపులను నిర్వీర్యం చేయాలి. అంతే కాదు పహిల్గాం దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను భారత్‌కి అప్పగించాలి. మోస్ట్ వాంటెడ్ ఇంటర్నేషనల్ టెర్రరిస్ట్ లష్కరే తోయిబా చీఫ్ అయిన మసూద్ అజార్ ని భారత్ కి అప్పగించాలి సరిహద్దులలో కవ్వింపు చర్యలు మానుకోవాలి. ఇలా చాలానే భారత్ పాక్ కి చెప్పనుంది. మరి వాటిని పాక్ ఆమోదించి దానికి అనుగుణంగా వ్యవహరిస్తేనే ఈ చర్చలకు అర్థం ఉంటుంది. అలా కాకుండా పాక్ కనుక తోక జాడిస్తే మాత్రం భారత్ తాను ఏమి చేయాలో అదే చేస్తుంది.

ఇండియన్ ఆర్మీ ఇటీవల హతమార్చిన ఉగ్రవాదుల పేర్లు బహిర్గతం అయ్యాయి. పాకిస్తాన్, పీవోకేలోని మొత్తం 9 టెర్రరిస్టు క్యాంపులపై ఈనెల 7న ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత వైమానిక దళం దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దాడిలో మొత్తం వందకు పైగా టెర్రరిస్టులు హతమయ్యారు .

కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినా సరే పాకిస్థాన్ ను మాత్రం నమ్మొద్దని పలువరు భారత రాజకీయనేతలు అభిప్రాయపడ్డారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాల నిర్మూలనకు దారితీయాలని నొక్కిచెప్పారు. "కాల్పుల విరమణను నేను స్వాగతిస్తున్నాను, ఇరుపక్షాలను అభినందిస్తున్నాను. ఇప్పుడు యుద్ధంతో సంబంధం లేని అమాయకుల ప్రాణనష్టం చూడము వారు (పాకిస్థాన్) దీనిని ఆపి, ఈ ఉగ్రవాద శిబిరాలను తొలగించి, అవి ఈ దేశంలో ఉగ్రవాదానికి కేంద్రాలుగా మారకుండా చూడాలి. అది కొనసాగినంత కాలం, ఈ సంఘర్షణ కొనసాగుతుంది, తాత్కాలిక కాల్పుల విరమణ ఎప్పటికీ శాశ్వతం కాదు" అని ఆయన అభిప్రాయపడ్డారు.






Cornerstone
@Puppalaguda
HMDA APPROVAL NO
045100/SKP/R1/U6/HMDA/09042021
RERA NO
P02400005057
EIPL
WHERE EVERY Family FINDS ITS CALM
BASE PRICE
₹9,200 PER SFT
+ NO GST
A VIBRANT COMMUNITY, EMBRACED BY NATURE
2.5 & 3 BHK APARTMENTS | 9.8 ACRE GATED COMMUNITY | 10 TOWERS | G+14 FLOORS
30+ AMENITIES | 56000 SFT CLUBHOUSE | GRAND ENTRANCE LOBBY
SCAN NOW
TO BOOK SITE VISIT
Call us on +91 9121 555 555, 99491 55551 | www.eiplgroup.com
Plot No.17/18, Survey No.159, Narsingi Village, Gandipet Mandal, Hyderabad, Telangana - 500 075.

# ఘనంగా 72వ మిస్ వరల్డ్ పోటీలు



**హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం మిస్ వరల్డ్ 72వ పోటీల ఆరంభ వేడుకలకు వేదికైంది. తెలుగు రాష్ట్రాల చరిత్రలో ఈ పోటీలు నిర్వహించడం ఇదే ప్రప్రథమం. వేడుకలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. 'హైదరాబాద్‌కు స్వాగతం, సుస్వాగతం' అంటూ నిర్వాహకులు అచ్చ తెలుగులో పలకరించారు. రామాచారి శిష్యబృందంలోని 50 మంది గాయనీగాయకులు అందెశ్రీ రచించిన రాష్ట్ర గేయం "జయజయహే తెలంగాణ జననీ జయకేతనం" ఆలపించారు. ప్రారంభ వేడుక తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుగా సాగింది. ప్రపంచదేశాలకు మన కళల్ని అద్భుతంగా పరిచయం చేసింది.**

తెలంగాణ జానపద నృత్యాలతో నాలుగు ఖండాలకు చెందిన పోటీదారులను పరిచయం చేయడం వీక్షకులకు సరికొత్త అనుభూతినిచ్చింది. కొమ్ముకోయ కళాకారులు లాటిన్ అమెరికా దేశాల పోటీదారులకు ఆహ్వానం పలికారు. తొలుత అర్జెంటీనా కంటెస్టెంట్ ర్యాంప్‌పైకి వచ్చారు. అనంతరం గోండు తెగకు చెందిన గుస్సాడి నృత్యంతో ఆఫ్రికా ఖండంలోని దేశాల పోటీదారును ఆహ్వానించారు. లంబాడీ-డప్పులు ప్రదర్శన విదేశీ-



యులను అమితంగా ఆకట్టుకుంది. వీరు యూరోపియన్ దేశ పోటీదారులకు స్వాగతం పలికారు. ఒగ్గుడోలు కళాకారుల వేషధారణ, ప్రదర్శన ఆకట్టుకుంది. జాతీయ జెండాను చేతబూని కళాకారులు అద్భుత ప్రదర్శన ఇచ్చారు. వీరు ఆసియా ఖండంలోని పోటీదారులను స్వాగతించారు. ఈ క్రమంలో తనను తాను పరిచయం చేసుకునే అవకాశం మొదట మిస్ అర్జెంటీనాకు దక్కింది. ఖండాల వారీగా ప్రదర్శన నిర్వహించగా.. కరీబియన్ లాటిన్ అమెరికా దేశాలకు చెందిన పోటీదారుల పరిచయంతో ప్రదర్శన మొదలైంది. ఇందులో మొదట మిస్ అర్జెంటీనాకు దక్కగా.. చివరన మిస్ మెనిజువెలా మెరిశారు. రెండో విడతలో ఆఫ్రికన్ దేశాల సుందరీమణులు వేదిక మీదకు వచ్చారు. మొత్తం 22 మంది మిస్ బ్యూటీలు ఆఫ్రికా ఖండం నుంచి ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత యూరోప్.. చివరన ఆసియా ఖండానికి చెందిన మిస్ బ్యూటీలు వేదిక మీదకు వచ్చారు. యూరోప్ నుంచి 32 దేశాల బ్యూటీలు రాగా.. ఆసియా ఖండం నుంచి 22 దేశాలకు చెందిన అందగత్తెలు ప్రాతినిధ్యం వహించారు. ఆఫ్రికా ఖండంలోని దేశాల నుంచి ప్రాతినిధ్యం వహించిన సుందరీమణుల్లో తొలుత మిస్ అంగోలాకు అవకాశం లభించగా.. చివరన జింబాబ్వే దేశానికి చెందిన పోటీదారు వేదిక మీదకు వచ్చారు.

చివరి టీంగా ఆసియా ఖండంలోని వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు వేదిక మీదకు వచ్చారు. ముఖ్యంగా మిస్ ఇండియా వరల్డ్ నందినీ గుప్తా స్టేడియం మీదకు వచ్చినప్పుడు స్టేడియం ప్రాంగణం మొత్తం చప్పట్లు.. ఈలలు.. కేరింతలతో మార్మోగింది. గోకులంలో గోపిక వస్త్రధారణతో నందినీ గుప్తా వచ్చారు. వేషధారణకు తగ్గట్లు తన పరిచయంలో భాగంగా ఆమె కవ్వంతో వెన్న చిలికే అభినయంతో వచ్చారు.

సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా.. హైదరాబాద్‌లో మిస్ వరల్డ్ ప్రారంభ వేడుకలు వైభవంగా, ప్రశాంతంగా జరిగాయి. 110 దేశాల అందాలభామలతోపాటు విదేశీ అతిథులకు తెలంగాణ ప్రభుత్వం మంచి ఆతిథ్యంతోపాటు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ వేడుకలను కోట్ల మంది తిలకించారు. ప్రపంచ శాంతికి, ఐక్యతకు మిస్ వరల్డ్ పోటీలు కూడా పాటుపడతాయని నిర్వాహకులు ప్రకటించారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజీని ఈ వేడుకలు మరోసారి ప్రపంచానికి చాటిచెప్పాయని పర్యాటకశాఖ వర్గాలు తెలిపాయి.

11వ శతాబ్దానికి చెందిన పేరిణి నృత్యం పోటీలకు ప్రేరణగా నిల్చింది. దీన్ని 250 మంది నర్తకీమణులు వేదికపై అద్భుతంగా ప్రదర్శించారు. కంటెస్టెంట్స్‌లో అందరికంటే చివరగా మిస్ వియత్నాం ర్యాంప్ పైకి వచ్చారు. కార్యక్రమం చివరలో అందరూ కలిసి తమతమ జాతీయ జెండాలను చేతపట్టుకుని వచ్చారు. చివరలో మిస్ ఇండియా నందిని గుప్తా మూడు రంగుల జెండా పట్టుకుని వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాత్రి 8.05 గంటలకు వేదికపైకి చేరుకున్నారు. ఆయన వెంట రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా వచ్చారు. మిస్ ఇండియాకు కరతాళ ధ్వనులతో ఆహూతులు స్వాగతం పలికారు. 'జనగణమన..' జాతీయ గీతాన్ని ప్రారంభ వేడుకల్లో పాడారు. సరిహద్దుల్లో దేశం కోసం పోరాడుతున్న సైనికులకు వారి ధైర్య సాహసాలకు ఈ సందర్భంగా నిర్వాహకులు సెల్యూట్ చేశారు.

ఈ సందర్భంగా తమ దేశ కల్చర్ ఉట్టిపడేలా వస్త్రాల్ని ధరించి



అందరిని ఆకట్టుకున్నారు. ప్రారంభ వేడుకల్లో పోటీదారులు తాము ధరించిన వస్త్రధారణకు అంతర్జాతీయ ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్లు ర్యాంకులు కేటాయిస్తారు. తొలిరోజు జరిగిన ఈ పోటీలో పాల్గొన్న సుందరీమణుల వస్త్రధారణతో పాటు.. వారి బాడీ లాంగ్వేజ్.. చురుకుదనాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటారు. ఇందులో మిస్ ఫిలిప్పీన్స్ ప్రతినిధి నెంబరు వన్ స్థానాన్ని సొంతం చేసుకోగా.. నంబరు 2గా భారత కంటెస్టెంట్ నందితా గుప్తా నిలిచారు. ఆ తర్వాతి స్థానాల్లో వరుసగా ...

మిస్ ఈక్వెడార్ మిస్ వెనిజులా మిస్ బ్రెజిల్ మిస్ కోట్ డిల్వోర్,- మిస్ థాయిలాండ్, మిస్ ఫ్రాన్స్, - మిస్ వర్టోరికో, - మిస్ కొలంబియా, - మిస్ శ్రీలంక సుందరీమణులు నిలిచారు. మిస్ వరల్డ్ ప్రారంభ వేడుకల్ని ప్రపంచ వ్యాప్తంగా 145 దేశాలకు చెందిన ప్రజలు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించినట్లుగా మిస్ వరల్డ్ నిర్వాహకులు చెబుతున్నారు.




INVEST WHERE THE FUTURE'S HEADED IN
HYDERABAD
WITH
RADHEY GROUP
BUILT ON TRUST
A Home for New Dreams,
THE SKYE IS EXPANDING...
Towers B & C launched.
New Towers. New Hopes. New You.
A World of 100+ Amenities
RADHEY skye
2,3 & 3.5 BHK Homes
Starting at ₹98 Lakhs
Velimela, Kollur
9100 52 52 52
Rera: P01100006237 *T&C APPLY
From Gruhapravesam to Grand Celebrations!
4 & 5 BHK Villas
Starting at
₹5.6 CR*
28 Acres
292 Villas
220-800 Sq.Yds
3778 to 6500 Sft
LIMITED SIGNATURE
PRIVATE BACKYARD VILLAS AVAILABLE
RAAGA
4&5 BHK
Private Backyard Villas
Velimela, Kollur
9100 76 76 76
Rera: P01100004172 *T&C APPLY

# ఎపి అభివృద్ధికి సహకరిస్తాం... అమరావతి రాజధాని పునర్నిర్మాణ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ





ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, అమరావతి రాజధాని నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని. అలాగే తమవంతుగా రాష్ట్ర ప్రగతికి సహకరిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్‌ను అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతికి ఉందని ఉద్ఘాటించారు. ఇంద్రలోక రాజధాని పేరు అమరావతి.. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి. స్వర్ణాంధ్ర నిర్మాణానికి ఇది శుభసూచిక. స్వర్ణాంధ్ర విజన్‌కు అమరావతి శక్తినిస్తే.. వికసిత్ భారత్‌కు స్వర్ణాంధ్ర బలమవుతుంది" అని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయ సమీపంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులతోపాటు వివిధ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు ఆయన వర్చువల్‌గా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా పలుమార్లు తెలుగులోనే మాట్లాడారు. 'అమరావతి దేశానికే మార్గదర్శకంగా మారబోతోంది. ఆంధ్రప్రదేశ్‌లోని యువత కలలు నిజం చేసే నగరంగా నిలవబోతోంది. ఐటీ, కృత్రిమ మేధ, గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఇండస్ట్రీ, విద్య, ఆరోగ్య రంగాల్లో దేశానికే మార్గదర్శకంగా (లీడింగ్ సిటీ)గా అమరావతి రూపొందుతుంది. ఈ రంగాల్లో మౌలిక వసతుల కల్పనను రికార్డుస్థాయిలో పూర్తి చేసేందుకు అవసరమైన మద్దతును రాష్ట్రానికి కేంద్రం అందిస్తుంది' అని చెప్పారు. 'కలలు కనడమే కాకుండా, వాటిని నిజం చేసుకోవడంలో ఆంధ్ర ప్రజలు ముందుంటారు' అని ప్రశంసించారు. మధ్యలోనూ పలుమార్లు ప్రధాని తెలుగులో మాట్లాడారు. తెలుగు మాటలతోనే తన ప్రసంగాన్ని ముగించారు. రాష్ట్రాభివృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని తెలుగువారందరికీ అర్థమయ్యేలా... అచ్చ తెలుగులో చెప్పారు. ఇవీ ఆ వివరాలు... "తల్లి దుర్గా భవానీ కొలువైన ఈ పుణ్యభూమిపై మీ అందరినీ కలవడం నాకు ఆనందంగా ఉంది" అంటూ మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.



2015 సంవత్సరంలో ప్రజా రాజధానికి శంకుస్థాపన చేసే అవకాశం నాకు లభించింది. గత కొన్నేళ్లుగా కేంద్రం అమరావతికి అన్ని విధాలుగా సహాయం అందిస్తోంది. మౌలిక సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకున్నాం. ఇప్పుడు చంద్రబాబు నేతృత్వంలో.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రహాలు అనుకూలించాయి. అమరావతిలో అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయి. హైకోర్టు, అసెంబ్లీ, సచివాలయం, రాజ్‌భవన్ సహా వివిధ భవనాల నిర్మాణాలకు ప్రాధాన్యమిస్తున్నాం' అని మోదీ వివరించారు. "టెక్నాలజీ నాతో ప్రారంభమైనట్లు సీఎం చంద్రబాబు ప్రశంసిస్తున్నారు.. కానీ మీకో రహస్యం చెబుతాను. గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొత్తలో.. చంద్రబాబు హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేస్తున్నారో గమనించాను. దగ్గరగా ఎన్నో తెలుసుకున్నాను. అధికారుల్ని పంపి పరిశీలింపజేశాను. ఆ రోజు తెలుసుకున్న వాటినే ఇప్పుడు అమలు చేసే అవకాశం లభించింది. అమలు చేస్తున్నాను' అని మోదీ పేర్కొన్నారు.

**మోదీ సహకారంతో అమరావతి నిర్మాణం పూర్తి చేస్తాం...చంద్రబాబు**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతులమీదుగా రాజధాని అమరావతి పనులు పున: ప్రారంభమయ్యాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఏపీ కలల రాజధాని అమరావతి కేవలం నగరం మాత్రమే కాదని... ఇది ఐదుకోట్ల ప్రజల సెంటిమెంట్ అని చంద్రబాబు అన్నారు. ఇదే సమయంలో.. ఇది నగరం మాత్రమే కాదని.. ఆంధ్రుల ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం, ఆశ, ఆకాంక్షలకు ప్రతిరూపమని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా రైతులు ఏకంగా 34 వేల ఎకరాలు పూలింగ్ కింద ఇచ్చారని తెలిపారు. ఇలా 29 వేల మంది రైతులు, 34 వేల ఎకరాల భూమిని రాజధానికి పూలింగ్ కి ఇవ్వడం అనేది దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఇదొక చరిత్ర అని సీఎం అన్నారు. ఇదే సమయంలో గత ప్రభుత్వం హయాంలో ఎన్నో ఇబ్బందులకు ఓర్చి అమరావతి కోసం రైతులు వీరోచితంగా పోరాడారని, వారి పోరాటం వల్లే అమరావతి పునః ప్రారంభమైందని, ఇది మీ విజయమని అన్నారు.

అలాంటి పరిస్థితుల్లో 2024 ఎన్నికల్లో మోదీపై నమ్మకం, టీడీపీ, జనసేన కలిసి పనిచేస్తే ఏకపక్షంగా ఇచ్చిన ప్రజాతీర్పుతోనే అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుందని.. ఫలితంగా పది నెలల్లోనే సవాళ్లను అధిగమించి.. కేంద్రం సహకారం, మోదీ ఆశీస్సులతో అమరావతి నిర్మాణాన్ని పట్టాలెక్కించామని చంద్రబాబు అన్నారు.

మోదీ అధికారంలోకి వచ్చినప్పుడు భారత ఆర్థిక వ్యవస్థ పదో స్థానంలో ఉండగా.. ఇప్పుడు అది ఐదో స్థానానికి ఎదిగిందని.. త్వరలోనే మూడో స్థానానికి చేరుతుందని.. ఫలితంగా 2047 నాటికి ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతుందని చంద్రబాబు అన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కేంద్ర ప్రభుత్వం, వ్యక్తిగతంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆక్సిజన్ అందించటంతో వెంటిలేటర్‌పై నుంచి బయటకొచ్చాం. మరికొన్ని రోజులు సహకారం అందిస్తే బలమైన ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతామని చంద్రబాబు నాయుడు చెప్పారు. ఉగ్రవాదంపై పోరులో కేంద్రం తీసుకునే ప్రతీ చర్యకూ తాము అండగా ఉంటామని.. మోదీకి అండగా ఉంటామని చంద్రబాబు ప్రతిజ్ఞ చేశారు. "మోదీజీ మేమంతా అండగా ఉన్నాం.. వందేమతరం.. భారత్ మాతాకీ జై" అంటూ చంద్రబాబు నినాదాలు చేశారు.. ప్రజలతోనూ నినాదాలు చేయించారు.

**సీఎం చంద్రబాబును.. ప్రశంసించిన మోదీ**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాను అనుకున్నది పట్టు బట్టి మరీ సాధించుకుంటారని, అందుకోసం ఎంత దూరమైనా శ్రమిస్తారం టూ మోదీ తన ప్రసంగంలో అనేక సందర్భాల్లో ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ఆయనను ప్రశంసించారు. టెక్నాలజీని ఉపయోగించుకోవడం లోనూ, రాష్ట్రాన్ని అభివృద్ధివైపు నడిపించుకోవడంలోనూ చంద్రబాబు అందరికంటే ముందువరసలో ఉంటారంటూ కితాబిచ్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గతాన్ని ఓసారి గుర్తుచేసుకున్నారు.

**మరోసారి సత్తా చాటుకున్న సీఎం**

అమరావతి రైతులను వారి ఉత్సాహాన్ని చూసి తాను ఇచ్చిన గడువు కన్నా మరో 50 నిమిషాలకుపైగా అదనంగా సమయం కేటాయించడాన్ని చూస్తుంటే ప్రధాని మోదీ సీఎం చంద్రబాబుకు ఎంత ప్రాధాన్యత ఇచ్చారో స్పష్టంగా అర్థమవుతోంది. ఇదే సందర్భంలో అమరావతి ప్రజా రాజధానిని ప్రపంచ దేశాల్లో 5వ అతిపెద్ద మహానగరంగా అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఉన్న సీఎం చంద్రబాబుకు మోదీ నుంచి అంతకంటే ఎక్కువగానే సహకారం లభించింది.

# ఛార్లెట్‌లో ఘనంగా 'చంద్రబాబు' 75వ జన్మదిన వేడుకలు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను ఛార్లెట్‌లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సందడిగా జరుపుకున్నారు. ఛార్లెట్‌లోని కంఫర్ట్ ఇన్ సూట్స్ లో జరిగిన ఈ వేడుకలకు భారీ సంఖ్యలో టిడిపి నాయకులు, ఎన్నారైలు హాజరయ్యారు. నభూతో నభవిష్యతి అన్న రీతిలో జరిపారు. ఎన్నారై టీడీపీ పార్టీ నాయకులతో కలిసి పిల్లలు, మహిళలు చంద్రబాబు పుట్టినరోజు కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా గుడివాడ శాసనసభ్యుడు, ఎన్నారై వెనిగళ్ళ రాము మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75 ఏళ్ళు వచ్చినప్పటికీ నేటికీ 18 గంటలకుపైగా పనిచేస్తున్నారని ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే విజనరీ ఉన్న నాయకుడని కొనియాడారు. చాలామంది 60 ఏళ్లు వచ్చిన తరువాత రిటైర్మెంట్ అయ్యామంటూ పనుల నుంచి విశ్రాంతి తీసుకుంటారని, కాని చంద్రబాబు నాయుడు 75 ఏళ్ళు వచ్చినప్పటికీ ప్రజలకోసం పనిచేయడం తనకు ఇష్టమని అంటూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికోసం నిరంతరం తపిస్తూ ఉన్నారని కొనియాడారు. ఈ వేడుకల్లో పాల్గొన్న ఛార్లెట్ టిడిపి నాయకులు కూడా చంద్రబాబు చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ మాట్లాడారు.

ఈ కార్యక్రమాన్ని ఛార్లెట్ ఎన్నారై టీడీపీ స్థానిక నాయకులు నాగ పంచుమర్తి, ఠాగూర్ మల్లినేని, సతీష్ నాగభైరవ, బాలాజి తాతినేని మరియు ఇతర ఎన్నారై టీడీపీ కార్యవర్గ సభ్యులు సమన్వయపరచారు. చివరన ఈ కార్యక్రమాన్ని విజయంతం చేసిన వారందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.





# అట్లాంటాలో ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలు అట్లాంటాలో ఘనంగా జరిగాయి. కమ్మింగ్ లోని సానీ మౌంటైన్ ఫార్మ్స్ ఎన్టీఆర్ విగ్రహ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గుడివాడ శాసనసభ్యులు రాము వెనిగండ్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబును గుండెల్లో పెట్టుకొని పూజిస్తానని అన్నారు. పనికిమాలిన వ్యక్తులను టార్గెట్ చేయడానికి సీఎం చంద్రబాబు ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. ప్రజల మంచి కోసం కష్టపడి పనిచేయడమే చంద్రబాబు బలమని అన్నారు. ప్రవాసాంధ్రులు చంద్రబాబు పి.4లో భాగస్వాములు కావాలని పిలుపిచ్చారు. చంద్రబాబు పుట్టినరోజు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎంతో ప్రాముఖ్యమైన రోజని, గత ఏడాది పర్యటనలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన చోటే చంద్రబాబు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ అవసరాలను తీర్చడానికి ఎలాంటి పరిస్థితుల్లోనైనా ముందు నిలబడుతూ, రాష్ట్ర తలరాతను మార్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న మహోన్నత వ్యక్తి చంద్రబాబు అని కొనియాడారు. ఖండాంతరాలు దాటి పుట్టినరోజు వేడుకలు జరుగుతుండడమే చంద్రబాబు గొప్పతనానికి నిదర్శనమని అన్నారు. తెలుగు ప్రజలందరూ రుణపడి ఉండాల్సిన వ్యక్తి చంద్రబాబు అని, మోడ్రన్ హైదరాబాద్‌ను ఎలా అభివృద్ధి చేశారో ప్రపంచ స్థాయిలో అమరావతి లాంటి గొప్ప నగర నిర్మాణాన్ని ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. మనం చేసే పనులు భవిష్యత్తు తరాలకు ఎలా ఉపయోగపడతాయో అని నిరంతరం ఆలోచిస్తున్నారు. చంద్రబాబు మాత్రం ప్రజలకు ఏం మంచి చేయాలో అని నిరంతరం ఆలోచిస్తారని అన్నారు. చట్ట ప్రకారంగానే వ్యవహరించాలనేదే చంద్రబాబు ఆలోచన అని చెప్పారు.




# హాంబర్గ్ లో చంద్రబాబు జన్మదిన వేడుకలు

ఏపీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబు 75వ వసంతంలో అడుగుపెట్టనున్న సందర్భాన్ని పురస్కరించుకని జర్మనీలోని హాంబర్గ్‌లో తెదేపా శ్రేణులు, అభిమానులు 'డైమండ్ జూబ్లీ' పేరుతో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఎన్నారై టీడీపీ జర్మనీ విభాగం ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. డాక్టర్ శివశంకర్ లింగం అధ్యక్షతన హంబర్గ్‌లో జరిగిన కార్యక్రమానికి గుంటూరు మిర్చియార్డు మాజీ ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేకు కోసి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు, నవ్యాంధ్రకు ఆయన చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. విభిన్నమైన పాలనతో అభివృద్ధికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని పేర్కొన్నారు. 'రాజకీయ నాయకుడు వచ్చే ఎన్నికల కోసం ఆలోచిస్తాడు. రాజనీతిజ్ఞుడు వచ్చే తరం కోసం ఆలోచిస్తాడు. అలాంటి రాజనీతిజ్ఞత చంద్రబాబు సొంతం. ఆంధ్రప్రదేశ్‌ను ఎక్కువ కాలం పాలించిన సీఎంగా, సుదీర్ఘకాలం ప్రతిపక్ష నేతగా చరిత్రలో నిలిచిపోయారు. నవ్యాంధ్రను శిథిలం నుంచి శిఖరం వైపు నడిపిస్తున్నారు. ఆయన 75వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభసందర్భాన్ని పురస్కరించుకొని డైమండ్ జూబ్లీ పేరుతో జర్మనీలో వైభవంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడా, క్విజ్ పోటీలు, రక్తదాన శిబిరాలు, రొట్టెలు, పండ్లను పంపిణీ చేస్తాం. చివరి రోజు విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తాం" అని నిర్వాహకులు వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, హాంబర్గ్ తెదేపా బృందం శశిధర్ ఏమిరెడ్డి, విక్రమ్ తల్లపనేని, దినేష్ పాకలపాటి, కిషోర్ దాసుగారి, అఖిల్ ప్రసన్న దున్న, శ్రీకాంత్ గోళ్ల, ఉజ్వల్ మారెడ్డి, ఫ్రాంక్‌ఫర్ట్‌నుంచి శ్రీకాంత్‌కుడితిపూడి, మ్యూనిచ్ నుంచి నరేష్ కోనేరుతో పాటు పలువురు తెలుగు సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.




## దోహాలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

ఏపీ సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు 75వ పుట్టిన రోజు వేడుకలు ఖతార్ రాజధాని దోహాలో ఘనంగా నిర్వహించారు. ఏప్రిల్ 20న దోహాలో ఎన్నారై తెదేపా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో తెదేపా అభిమానులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని చంద్రబాబు జన్మదిన వేడుకల్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం చంద్రబాబు విశిష్ట నాయకత్వ పటిమను ప్రశంసిస్తూ.. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నారై తెదేపా నేతలు మాట్లాడుతూ.. చంద్రబాబు గొప్ప విజనరీ నేత అని కొనియాడారు. తెలుగు వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. ఐటీ రంగాన్ని ఉమ్మడి ఏపీలో అభివృద్ధి చేసిన విషయాన్ని రాజకీయ ప్రత్యర్థులు సైతం అంగీకరించిన అక్షర సత్యమని, గత పాలకుల నిర్వాకంతో అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని మళ్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టి.. అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఆ దిశగా లక్ష్య సాధన కోసం అహర్నిశలు కృషిచేస్తున్నారని తెలిపారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రార్థిస్తూ.. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై తెదేపా (ఖతార్) ప్రెసిడెంట్ గొట్టిపాటి రమణయ్య, ఉపాధ్యక్షుడు మద్దిపోటి నరేష్, జనరల్ సెక్రటరీ రవి పొనుగుమాటి, నేతలు యరమంచిలి శాంతయ్య, బొడ్డు రామారావు, దాసరి రమేష్, రవీంద్ర మాగులూరి, కోడలి సుధాకర్, కవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ లూయిస్‌లో..

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదిన వేడుకలు మిస్సోరి రాష్ట్రం సెయింట్ లూయిస్‌లో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కూటమి కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో సమిష్టిగా ఈ వేడుకలు నిర్వహించారు. ఏపీని అభివృద్ధి పథంలో నడిపించే నాయకుడిగా మరింత కాలం సేవలందించాలని, ఆయన ఆరోగ్యంగా ఉండాలని సభికులు ఆకాంక్షించారు.






## బహ్రెయిన్‌లో ఘనంగా చంద్రబాబు 75వ జన్మదిన వేడుకలు

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు బహ్రెయిన్‌లో ఘనంగా జరిగాయి. తెలుగు దేశం పార్టీ నాయకులు, నందమూరి అభిమానులు వేడుకల్లో పాల్గొని చంద్రబాబు పార్టీ కోసం, ప్రజలకోసం చేసిన కృషిని కొనియాడారు. వివిధ రంగాలలో దేశ విదేశాలలో కూడా గుర్తింపు కలిగిన ఏకైక నాయకుడు మన బాబు గారు అని అన్నారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు కీర్తిశేషులు అన్న నందమూరి తారక రామారావు అయితే ఐటి, వివిధ రంగాలలో తెలుగు జాతి ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కిందని అన్నారు.






## హాంగ్‌కాంగ్‌లో ఘనంగా శ్రీ విశ్వావసు నామ ఉగాది వేడుకలు




ది హాంకాంగ్ తెలుగు సమాఖ్యలో ఆధ్వర్యంలో ఎన్నారైలు విశ్వావసు నామ ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉగాది వేడుకలు తెలుగు కుటుంబాలకు ఎంతో ఉత్సాహాన్నిచ్చాయి. తెలుగు సంవత్సరాదిని ఐక్యతతో, సాంస్కృతిక సంపదతో జరుపుకున్నారు. ది హాంగ్ కాంగ్ తెలుగు సమాఖ్య (టీహెచ్‌కేటీఎస్) నిర్వహించే ఈ కార్యక్రమం, అనధికారికంగా ఇరవై రెండు సంవత్సరాలుగా, పదమూడు సంవత్సరాల అధికారిక సంస్థగా తెలుగు సేవ కొనసాగిస్తోంది. చింగ్ మింగ్ ఉత్సవం కారణంగా హాంకాంగ్‌లో సుదీర్ఘ వారాంతం సెలవులు ఉన్నప్పటికీ, విశేషమైన సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి హాంకాంగ్ అండ్ మకావులోని భారత కాన్సులేట్ జనరల్ నుంచి కాన్సుల్ కూచిభొట్ల వెంకట రమణ, హోం అఫైర్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ జిల్లా అధికారి మొక్ మాంగ్ చాన్, ఎన్ఏఏసి టచ్ సెంటర్ ప్రాంతీయ డైరెక్టర్ కోనీ వాంగ్, హాంకాంగ్ బ్యాంక్ లిమిటెడ్ ఉన్నత అధికారి దేవేష్ శర్మ హాజరయ్యారు. కూచిభొట్ల వెంకట రమణ తెలుగు భాష, సాంస్కృతిక విలువలను పునరుద్ధాటిస్తూ వీటిని భావి తరాలకు అందించాల్సిన కర్తవ్య ప్రాముఖ్యతని గుర్తుచేశారు. తెలుగు సమాఖ్య ద్వారా హాంగ్‌కాంగ్ తెలుగు ప్రజలకు చేస్తున్న సేవలను ఆయన అభినందించారు.

తన ప్రసంగంలో, తెలుగు సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు జయ పీసపాటి హాంకాంగ్‌లోని తెలుగు వారిలో ఒక అనుబంధ భావన, సంబంధాన్ని సృష్టించడం ముఖ్యోద్దేశంగా సంస్థ ప్రయాణం, దాని లక్ష్యం గురించి ప్రతిబింబించారు. సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం, సమాజానికి తిరిగి ఇవ్వడం ప్రాముఖ్యతను ఆమె ఎంతో అవసరమని చెప్పారు. హాంకాంగ్, భారతదేశంలోని వెనుకబడిన వర్గాలకు మద్దతు ఇవ్వడానికి తమ సంస్థ చేస్తున్న ప్రయత్నాలను ప్రస్తావించారు.

# జర్మనీలో ఘనంగా ఉగాది వేడుకలు

తెలుగు వెలుగు జర్మనీ సంఘం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఫ్రాంక్‌ఫర్ట్ నగరంలో ఘనంగా నిర్వహించారు. ఫ్రాంక్‌ఫర్ట్, పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తెలుగు కుటుంబాలు పాల్గొని.. సంగీతం, నృత్యం, సంప్రదాయ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ముందుగా సంఘం వ్యవస్థాపకులు సాయిరెడ్డికి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సంఘం జనరల్ సెక్రటరీ సూర్యప్రకాష్ వెలగా మాట్లాడుతూ తెలుగు కమ్యూనిటీ ఇటీవల వేగంగా ఎదుగుతోందని, తెలుగు భాష, సంస్కృతి, ఐక్యతకు ఈ వేడుక ప్రతీకగా నిలిచిందన్నారు. సాయిరెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు.

ఈ వేడుకకు ఫ్రాంక్‌ఫర్ట్ బర్గర్ మాస్టర్ నసరిన్ ఎస్కందారి-గ్ర్యూన్‌బర్గ్ ముఖ్య అతిథిగా హాజరై జర్మనీలో తెలుగు సమాజానికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.సంబరాల్లో చిన్నారులు, యువత, కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమాన్ని ప్రీతం బొడా విట్టల్, ఆదర్శ్ వంగల సమన్వయపరిచారు.



# టీసీఏ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఉగాది, శ్రీరామనవమి వేడుకలు

కెనడాలోని టొరంటోలో ఉగాది పండుగ, శ్రీరామ నవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ కెనడా అసోసియేషన్ (టీసీఏ) ఆధ్వర్యంలో గ్రేటర్ టొరంటోలో జరిగిన ఈ సంబురాలకు తెలంగాణ వాస్తవ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సంబురాలను తెలంగాణ కెనడా అసోసియేషన్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ ఆధ్వర్యంలో బోర్డు ఆఫ్ ట్రస్టీ, వ్యవస్థాపక సభ్యుల సహకారంతో విజయవంతం చేశారు. ఉగాది పండుగ నాడు పురోహితులు నరసింహాచార్యులు శ్రోతలకు పంచాంగ శ్రవణం చేయగా, శ్రీరామ నవమి నాడు శ్రీకాంత్ కాసర్ల శ్రీ సీతా రాముల కల్యాణ ఉత్సవాలు జరిపించారు.

ఈ సందర్భంగా టీసీఏ అధ్యక్షుడు శ్రీనివాస్ మన్నెం మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల తెలంగాణ పండుగలు, సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేసి ముందుకు తీసుకు వెళ్లడానికి దోహదం చేస్తాయన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పలువురు పెద్దలు, చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. ఇందులో భాగంగా 135 మంది కళాకారులు 23 వినూత్నమైన ప్రదర్శనలతో నాలుగు గంటల పాటు ప్రేక్షకులను అలరించారు.ఈ వేడుకల్లో గెలిచిన వారందరికీ బహుమతులు అందజేశారు.మునుపెన్నడు లేనివిధంగా 13 ఏండ్లలోపు చిన్నారులకు స్పెల్లింగ్ చాలెంజ్ పోటీలను నిర్వహించారు. బెస్ట్ బ్రెయిన్స్ అధినేత రమేష్ న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన ఈ కార్యక్రమానికి చిన్నారుల నుంచి అనూహ్యమైన స్పందన లభించింది. ఈ వేడుకల్లో గెలిచిన వారందరికీ బహుమతులు అందజేశారు.






# జపాన్ తెలుగు సమాఖ్య అధ్యర్యంలో వైభవంగా ఉగాది వేడుకలు

జపాన్ తెలుగు సమాఖ్య ( జేటీఎస్) ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలను టోక్యోలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సంబరాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా జేటీఎస్ ప్రతినిధులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. జపాన్‌లోని తెలుగు ప్రజలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారని జేటీఎస్ పేర్కొంది. బిజీ షెడ్యూల్‌లోనూ ఈ కార్యక్రమానికి హాజరయ్యారని పేర్కొంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపింది. తెలుగు వారసత్వాన్ని చాటుతూ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పంచాంగ శ్రవణం, ఉగాది పచ్చడి, దక్షిణాది రుచులతో పండగ వాతావరణం నెలకొంది. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన వేడుకలో 500కు పైగా తెలుగు కుటుంబాలు పాల్గొని సందడి చేశాయి.




# 9వ ప్రపంచ "తెలుగు సాహితీ సదస్సు" యొక్క సభా విశేష సంచిక అంతర్జాల మాధ్యమంలో విజయవంతం

ఖతార్ దేశ రాజధాని దోహా మహానగరంలో ప్రతిష్టాత్మకంగా 2024 నవంబర్లో జరిగిన "9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు" యొక్క సభా విశేష సంచిక అంతర్జాల మాధ్యమంలో ఆదివారం విజయవంతంగా ఆవిష్కరించబడింది. 'వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా' మరియు 'ఆంధ్ర కళా వేదిక %-% ఖతార్' సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహింపబడి, మధ్య ప్రాచ్య దేశాలలోనే తొలి సాహితీ సదస్సుగా రికార్డును సృష్టించిన ఈ '9వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులో పది దేశాల నుండి పాల్గొన్న వక్తలు, కవులు, రచయితలు ప్రసంగించిన అన్ని అంశాలను పొందుపరుస్తూ 380 పేజీల తో ఈ సభా విశేష సంచిక రూపొందించబడింది. ఈ ఉద్గ్రంధానికి సంపాదకులుగా రాధికా మంగిపూడి, విక్రమ్ సుఖవాసి, వంగూరి చిట్టెన్ రాజు, లక్ష్మి రాయవరపు, శాయి రాచకొండ వ్యవహరించారు.

సదస్సు నిర్వాహకవర్గము, సంచిక సంపాదకులు, సదస్సులో వివిధ దేశాల నుండి పాల్గొన్న వక్తలు, రచయితలు అందరి సమక్షంలో ఈ పుస్తక ఆవిష్కరణ జరగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకించి అంతర్జాల మాధ్యమంలో ఏర్పాటు చేశామని నిర్వాహకులు తెలిపారు.

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపకులు డా. వంగూరి చిట్టెన్ రాజు, ఖతార్ ఆంధ్ర కళా వేదిక నుండి విక్రమ్ సుఖవాసి ప్రధాన నిర్వాహకులుగా, వారి అధ్యక్షతన, రాధిక మంగిపూడి సభానిర్వహణలో దాదాపు మూడు గంటల పాటు ఆదివారం సాయంత్రం నిర్వహింపబడిన ఈ కార్యక్రమంలో భారత్, ఖతార్, అమెరికా, సౌదీ అరేబియా, బహరైన్, యూఏఈ, సింగపూర్ తదితర దేశాలనుండి వక్తలు, తెలుగు సంస్థల ప్రతినిధులు, రచయితలు పాల్గొన్నారు.

## యూకేలో ఎస్వీబీటీసీసీ ఆధ్వర్యంలో అరంగరంగ వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

యూకేలోని బ్రాక్నెల్‌లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర బాలాజీ ఆలయ సాంస్కృతిక కేంద్రం (ఎస్వీబీటీసీసీ) ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని కమనీయంగా నిర్వహించారు. ఎస్వీబీటీసీసీ ప్రతిష్ఠిత అర్చకులతో సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన రాములవారి కల్యాణోత్సవాన్ని నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు.
ఈ ఆధ్యాత్మిక వేడుకలో అర్చకులు వేదమంత్రాలు, ప్రార్థనలతో ప్రత్యేక పూజలతో నిర్వహించారు. భజనలు, భక్తిగీతాలను ఆలపించారు. అనంతరం భక్తులందరికీ తిరుపతి లడ్డూ ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు తోడ్పాటు అందించిన వాలంటీర్లు, భక్తులకు ఆలయ నిర్వహణ బృందం కృతజ్ఞతలు తెలిపింది. అంగరంగ వైభవంగా నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక వేడుకకు దాదాపు మూడు వేల మందికి పైగా భక్తులు, పలువురు రాజకీయ ప్రముఖులు, కౌన్సిలర్లు హాజరయ్యారు.






## ఘనంగా కోవెంట్రీ తెలుగు అసోసియేషన్ దశాబ్ది ఉత్సవాలు

కోవెంట్రీ తెలుగు అసోసియేషన్ తెలుగు కమ్యూనిటీని స్థాపించి పదేళ్లు పూర్తయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. యూకే లో జరిగిన దశాబ్ది ఉత్సవాలకు మిడ్‌ల్యాండ్స్, చుట్టుపక్కల నుంచి కుటుంబసమేతంగా 450 మంది సభ్యులు హాజరయ్యారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నటుడు కెవ్వు కార్తీక్ తన హాస్యంతో ఆహూతులను కడుపుబ్బ నవ్వించారు. తెలుగువారందరినీ ఒకే చోట చేర్చాలనే మంచి ఉద్దేశంతో అసోసియేషన్ స్థాపించి విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. పదేళ్ల పండుగ జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఒక్క తెలుగు కుటుంబానికి అభినందనలు తెలిపారు. వేడుకకు విచ్చేసిన వారందరికీ నిర్వాహకులు ధన్యవాదాలు తెలిపారు.
దాదాపు 8 గంటలపాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఉత్సవాలు, ఆటలు, పాటలు, నృత్యాలు, మహిళలకు మెహందీ, పిల్లలకు ఫేస్ పెయింటింగ్ లాంటి కార్యక్రమాలను నిర్వహించారు. ప్రముఖ నృత్య కళాకారిణి రాగసుధ తన నృత్యంతో అలరించారు. ఆమె ఇప్పటికే ఎన్నో అవార్డులు గెలుచుకుని తెలుగు సాంస్కృతిక రంగంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.




## వైభవంగా స్వరలయ ఆర్ట్స్ సింగపూర్ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ 6వ వార్షికోత్సవ వేడుకలు



జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు విచ్చేసి సింగపూర్ లోని తెలుగు వారంతా అన్ని విధాలా సుసంపన్నులని ఈ విధంగా లలిత కళలను ప్రోత్సహించడం ఆనంద దాయకం అని చెప్పారు. చిన్నారులు పాడిన పాటలు ఎంతో బాగున్నాయి అని, ఇంత చక్కగా నేర్పిన గురువును నేర్చుకున్న వారి శిష్యులను వారి తల్లిదండ్రులను మెచ్చుకొన్నారు సంగీతం, నాట్యం వంటి కళల ద్వారా మనలో మృదుత్వం కలుగుతుందని, నేటి యాంత్రిక జీవితంలో ఈ మాధ్యమం ఎంతో ముఖ్యం అని కాబట్టి కళల పైన ఉన్న ఆసక్తిని తమ తమ ఆర్థిక సంపాదన రథ చక్రాల కింద పడి నలిగి పోనివ్వవద్దని కోరారు.
ఈ కార్యక్రమానికి TS వైస్ ప్రెసిడెంట్ శ్రీ జ్యోతీశ్వర్ , శ్రీ సాంస్కృతిక కలసారథి అధ్యక్షులు కవుటూరు రత్న కుమార్, TCSS అధ్యక్షులు గడప రమేష్, TAS (మనం తెలుగు) అసోసియేషన్ అనిత రెడ్డి , కమల క్లబ్ మాజీ అధ్యక్షులు, సారీ కనెక్షన్ అడ్మిన్ పద్మజ నాయుడు , మగువ మనసు అడ్మిన్ వీర మాంగోస్ ఉష , సింగపూర్ తెలుగు టీవి రాధాకృష్ణ గణేశ్న , జయంతి రామ, భాగవత ప్రచార సమితి భాస్కర్ ఊలపల్లి, H& H శ్యామల, విష్ణు ప్రియ , సింగపూర్ తెలుగు వనితలు అడ్మిన్స్ శ్రీ క్రాంతి, దేదీప్య, జయ, ప్రత్యూష , అమ్ములు గ్రూపు నుండి అడ్మిన్ సునీత రామ్ గారు, KCAS దివ్య ఇంకా పలువురు సింగపూర్ తెలుగు కమ్యూనిటీ వ్యవస్థాపకులు హాజరయి అందరూ కలిసి వైస్ ఛాన్స్ లర్ గారిని సన్మానించారు. పొట్టి శ్రీరాములు, తెలుగు విశ్వవిద్యాలయం సర్టిఫికేట్ కోర్సు మొదటి వత్సరం, రెండవ సంవత్సరం పరీక్షల్లో ఉత్తీర్ణత పొందిన స్వరలయ ఆర్ట్స్ విద్యార్థులకు వైస్ ఛాన్స్ లర్ బహుమతి ప్రధానం చేశారు. అతిథులకు మొమెంటోలను బహుకరించారు.

## తానా 24వ మహాసభలు ఆటలపోటీలు

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) డిట్రాయిట్‌లో వైభవంగా నిర్వహించనున్న తానా 24వ మహాసభలకు అవసరమైన ఏర్పాట్లను ముమ్మరం చేసింది. మరోవైపు ప్రచార కార్యక్రమాలను చేపట్టింది. ఈ మహాసభలను పురస్కరించుకుని వివిధ రకాల ఆటల పోటీలను తానా స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నాగ పంచుమర్తి పర్యవేక్షణలో నిర్వహిస్తోంది. కమ్యూనిటీని మహాసభల్లో భాగస్వామ్యం చేసేందుకు వీలుగా జరిగే ఈ పోటీల్లో అందరూ పాల్గొనాలని తానా నాయకులు కోరారు.




1.చెస్ టోర్నమెంట్‌ను మే 3వ తేదీన నోవీలోని స్పార్క్ ఎరీనాలో నిర్వహిస్తోంది.

2.మెగా క్రికెట్ టోర్నమెంట్ ను మే 24,25,26 తేదీల్లో మిచిగన్ లోని వెస్ట్ బ్లూమ్ ఫీల్డ్ టౌన్ షిప్‌లోని డ్రేక్స్ స్పోర్ట్స్ పార్క్ లో ఏర్పాటు చేసింది.

4.వాలీబాల్ టోర్నమెంట్‌ను జూన్ 7,8 తేదీల్లో నిర్వహిస్తోంది. నోవీలోని స్పార్క్ ఎరీనాలో ఈ పోటీలు జరగనున్నది.

5.గోల్ఫ్ టోర్నమెంట్ ను జూల్కె 3వ తేదీన నిర్వహిస్తోంది.

# టాంటెక్స్ "నెలనెల తెలుగువెన్నెల", తెలుగు సాహిత్య వేదిక ౨౧౩వ సాహిత్య సదస్సు విజయవంతం



డల్లాస్ ఫోర్ట్ వర్త్, ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం , టాంటెక్స్ "నెలనెల తెలుగువెన్నెల" ,తెలుగు సాహిత్య వేదిక 213 వ సాహిత్య సదస్సు 2025 ఏప్రియల్ నెల 27 వ తేదీ న ఆదివారం నాడు డాలస్ పురము నందు ఘనంగా నిర్వహించబడింది.నగరము నందు గల సమావేశ మందిరము వేదికగా విశ్వావసు నామసంవత్సర శు భాకాంక్షలతో నిర్వహించిన ఉగాది కవి సమ్మేళనం న భూతో నభవిష్యత్ అన్నట్లుగా సాహితీ ప్రియులను అలరించింది. తొలుత శ్రీ ముత్తుస్వామి దీక్షితార్ కీర్తన "వల్లభ నాయకా "ప్రార్ధన గేయాన్ని కుమారి సమన్విత మాడా వీనుల విందు ఆలాపనతో సదస్సును ప్రారంభించడం జరిగింది. సంస్థ సమన్వయ కర్త దయాకర్ మాడా స్వాగత వచనాలు పలుకుతూ టాంటెక్స్ 200 వ సదస్సు కు గాను ప్రముఖ కవి కీ శే వడ్డేపల్లికృష్ణ వ్రాసిన "నెల నెలా –తెలుగు వెన్నెలా " గీత వైశిష్ట్యాన్ని కొనియాడి, ఆ సుమధుర గీతాన్ని మరొకసారి వినిపించడం జరిగింది.

తరువాత పాలక మండలి ఉపాధిపతి మరియు సాహిత్య వేదిక సమన్వయకర్త దయాకర్ మాడా తన తొలి ప్రసంగంలో ప్రభవాది 60 తెలుగు సంవత్సరాల చరిత్ర విశిష్టతను వివరిస్తూ రాశి ని బట్టి ఆదాయ వ్యయాలను లెక్కించే పద్ధతులతో సహా పంచాంగ శ్రవణము నిర్వహించారు అంతేకాకుండా 'కింకర్తవ్యం"స్వీయ కవితను గానం చేసిన శ్రీ దయాకర్ మాడ కాయగూరల ఆకుకూరల తెలుగు పేర్లు స్ఫురించేలా తమాషా క్విజ్ అద్భుతంగా నిర్వహించారు. టాంటెక్స్ ప్రస్తుత అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ పొట్టిపాటి తమ ఉగాది సందేశంలో విశ్వావసు నామ ఉగాది నూతన సంవత్సరమంతా ఇక్కడి తెలుగువారు సుఖ సంతోషాలతో తులతూగాలని ఆకాంక్షించారు.

సాహితీప్రియులనందరినీ భాగస్వాములను చేస్తూ గత 83 మాసాలుగా నిరాటంకంగా నిర్వహిస్తున్న ధారావాహిక" మనతెలుగుసిరిసంపదలు"నేడు ప్రత్యేకతను సంతరించుకొంది.చమత్కార గర్భిత పొడుపు పద్యాలు ప్రహేళికలు,పొడుపు కథలు సహా దాదాపు యాభై ప్రక్రియల లోని వైవిధ్య భరితమైన తెలుగు భాషా పదసంపదను స్పృశించడం, అక్షర పద భ్రమకాలు ప్రశ్నలుగా సంధించి సమాధానాలను రాబట్టడంలో విజయవంతమైన డాక్టర్ నరసింహారెడ్డి ఊరిమిండి వారిని పలువురు ప్రశంసించడం జరిగింది.అనేక మంది సాహితీ ప్రియులు పాల్గొని వీక్షించడంతో సదస్సు విజయవంతమైంది.

---



# తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (TTA) టంపా టీమ్ ఆధ్వర్యంలో పికెట్ బాల్ టోర్నమెంట్ విజయవంతం

తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (TTA) టంపా చాప్టర్ ఆధ్వర్యంలో పికెట్ బాల్ టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించారు. తెలుగు సాంప్రదాయ ఆటలను ప్రోత్సహించడం తో పాటు సభ్యుల మధ్య మంచి సంబంధం పెంచడం ఇలాంటి ఆటలు ఎంతో దోహదం చేస్తాయి.పికెట్ బాల్ ఆటలో గెలుపొందిన విజేతలందరికీ అభినందనలు తెలియజేశారు.టోర్నమెంట్ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ రఘు ఆలుగుబెల్లి, దిలీప్ వాస

రీజినల్ వైస్ ప్రెసిడెంట్స్ (RVP) రాజేష్ రెడ్డి, క్రాంతి రెడ్డి, ప్రవీణ్ గజ్జల, రాజేష్ యంసని మరియు రీజినల్ కోఆర్డినేటర్స్ ప్రణయ్ ముంగర, రూపేష్ యమ, పృథ్వీ అలుగుబెల్లి, మౌనిక కులకర్ణిల శ్రమ మరియు సహకారంతో విజయవంతం అయ్యాయి.

# తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (TTA)

## న్యూయార్క్ చాప్టర్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా మహిళల క్రీడా దినోత్సవం

తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (TTA) న్యూయార్క్ చాప్టర్ ఆధ్వర్యంలో విజయవంతంగా మహిళల క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, టిటిఎ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం అవడానికి సహకరించిన సహోదర్ పెద్దిరెడ్డి (కోశాధికారి), ఉష మన్నెం (మాట్రిమోనియల్ డైరెక్టర్), రంజీత్ క్యాతం (బోర్డ్ ఆఫ్ డైరెక్టర్), శ్రీనివాస్ గూడూరు (సోవెనీర్ డైరెక్టర్), జయప్రకాష్ ఎంజాపురి మరియు న్యూయార్క్ చాప్టర్ లోని పలువురిని టిటిఎ నాయకత్వం అభినందించింది అంతేకాదు మహిళల క్రీడా కార్యక్రమాలకు తమ సంఘం మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు.



# సింగపూర్ పార్లమెంట్ ఎన్నికల్లో పీఏపీ ఘన విజయం .. మరోసారి ప్రధానిగా లారెన్స్ వాంగ్



సింగపూర్ ఎన్నికల్లో అధికార పీపుల్స్ యాక్షన్ పార్టీ(పీఏపీ) ఘన విజయం సాధించింది. ప్రధాని లారెన్స్ వాంగ్ నేతృత్వంలోని ఈ పార్టీ మొత్తం 97 పార్లమెంటు స్థానాలకు గాను రికార్డు స్థాయిలో 87చోట్ల గెలుపొందింది. మొత్తం 26లక్షల మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. సింగపూర్ పార్లమెంటులో మొత్తం 98 సీట్లుండగా 5 చోట్ల ఇప్పటికే పీఏపీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎన్నికలు జరిగిన 93 సీట్లలో 82 చోట్ల ఆ పార్టీ విజయం సాధించి మొత్తం 87సీట్లను గెలుచుకుంది. ప్రతిపక్ష వర్కర్స్ పార్టీ 10 సీట్లలో గెలిచింది. 66 ఏళ్లుగా సింగపూర్‌లో పీఏపీనే అధికారంలో కొనసాగుతోంది.



# సింగపూర్ లో ఘనంగా మే డే వేడుకలు

తెలంగాణ కల్చరల్ సొసైటీ, సింగపూర్ (టీసీఎస్ఎస్) ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం (మే డే ) వేడుకలు సింగపూర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ కల్చరల్ సొసైటీ అధ్యక్షుడు గడప రమేష్ సింగపూర్ లో పనిచేస్తున్న తెలంగాణ, ఇతర కార్మికులకు అందరికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. మే డే సందర్భంగా సింగపూర్ లో మల్టీనేషనల్ కంపెనీ లో పని చేస్తున్న కార్మికులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన చెట్టిపల్లి మహేష్ కు తెలంగాణ కల్చరల్ సొసైటీ (సింగపూర్) తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాము బొందుగుల, కోశాధికారి నంగునూరి వెంకట రమణ, సొసైటీ ఉపాధ్యక్షుడు బసిక ప్రశాంత్ రెడ్డి, దుర్గ ప్రసాద్, భాస్కర్ గుప్త నల్ల, జూలూరి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షురాలు మిర్యాల సునీత రెడ్డి, సంస్థాగత కార్యదర్శి కాసర్ల శ్రీనివాస రావు, ప్రాంతీయ కార్యదర్శులు బొద్ద రోజా రమణి, నడికట్ల భాస్కర్, శశిధర్ రెడ్డి, రవి కృష్ణ విజాపూర్,సంతోష్ వర్మ మాదారపు, కార్యవర్గ సభ్యులు శివ ప్రసాద్ ఆవుల, మణికంఠ రెడ్డి, రావుల సుగుణాకర్ రెడ్డి, చల్ల కృష్ణ, ప్రవీణ్ మామిడాల, సతీష్ పెసరు, పెరుకు శివ రామ్ ప్రసాద్, రవి చైతన్య మైసా, భాస్కర్ రావు పులిగిళ్ల, విజయ మోహన్ వెంగళ పాల్గొన్నారు.



# శివపదం గ్లోబల్ పోటీలు 2025 విజయవంతం




ఇది పంచాక్షరి లాగా ఐదు రోజుల పాటు జరిగింది. శివపదం రచయిత, శివుడిపై వెయ్యి పాటలు రాసిన శ్రీ డాక్టర్ సామవేదం షణ్ముఖ శర్మ గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రపంచవ్యాప్తంగా వాణి గుండ్లాపల్లి నేతృత్వంలో నిర్వహించారు.

ఈ సంవత్సరం, మేము సమూహ గానం మరియు నృత్య పోటీలను ప్రవేశపెట్టాము. స్పందన అద్భుతంగా ఉంది. కళ మరియు సంస్కృతిపై ఇంత ఆసక్తిని చూసి మేము చాలా సంతోషిస్తున్నాము. ఎనిమిది దేశాల నుండి మొత్తం 300 మంది పాల్గొన్నారు. వివిధ దేశాల నుండి వివిధ విభాగాలలో 26 మంది శాస్త్రీయ సంగీత, నృత్య గురువులు న్యాయనిర్ణేతలు గా ఉన్నారు.

# శాంతా బయోటెక్ వరప్రసాద్ రెడ్డి విరాళం

శంకర నేత్రాలయ ను 1988 జూన్‌లో రాక్‌విల్, మేరీల్యాండ్ లో స్థాపించారు. అమెరికాలో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా నిధులను సేకరించి భారతదేశంలోని శంకర నేత్రాలయ (చెన్నై)సంస్థ సేవా కార్యక్రమాలకు వినియోగిస్తారు. శంకర నేత్రాలయ వారు అట్లాంటాలో నిర్వహించిన సమావేశంలో శాంతా బయోటెక్ వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ కెఐ వరప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. శంకర నేత్రాలయ యుఎస్ అధ్యక్షుడు బాలారెడ్డి ఇందుర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వరప్రసాద్ రెడ్డి 25లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. దీనితో ఆయన ఇప్పటివరకు 50లక్షలను ఆయన శంకర నేత్రాలయకు అందజేశారని నిర్వాహకులు తెలిపారు. డల్లాస్‌లో బేడపూడి ప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మరో కార్యక్రమంలో కూడా వరప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ప్రకాష్ 50వేల డాలర్లను విరాళంగా ప్రకటించారు. డల్లాస్ కార్యక్రమంలో మొత్తం లక్ష డాలర్లు సమకూరినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ రెండు కార్యక్రమాల్లో కార్యదర్శి మూర్తి రేకపల్లి, పాలకమండలి సభ్యులు శ్రీని వంగిమళ్ళ, ఉపేంద్ర రాచుపల్లి, నీలిమ గడ్డమణుగు, డా. కిషోర్ రసమల్లు, రాజేష్ తడికమల్ల, శంకర నేత్రాలయ USA పాలకమండలి సభ్యుడు డా. యు. నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చిరంజీవి- అనిల్ రావిపూడి మూవీ ప్రారంభం




'సంక్రాంతికి వస్తున్నాం'తో ఇటీవల మంచి విజయాన్ని అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి, చిరంజీవి హీరోగా ఓ సినిమా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల పూజా కార్యక్రమాలతో ఆ చిత్రం ప్రారంభమైంది. చిరంజీవి కోసం ఔట్ అండ్ ఔట్ ఎంటర్ టైన్ స్క్రిప్ట్ సిద్ధం చేశారు. ఈ చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవానికి హీరో వెంకటేశ్, నిర్మాతలు అశ్వనీదత్, అల్లు అరవింద్, దగ్గుబాటి సురేశ్‌బాబు, దిల్ రాజు, నాగవంశీ, దర్శకులు రాఘవేంద్రరావు, వశిష్ఠ, వంశీ పైడిపల్లి, శివ నిర్వాణ, బాబీ, శ్రీకాంత్ ఓదెల, రచయిత విజయేంద్ర ప్రసాద్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి వెంకటేశ్ క్లాప్ కొట్టారు. తనదైన మార్క్ కామెడీ, యాక్షన్‌తో అనిల్ ఈ సినిమాని తెరకెక్కిస్తున్నారు. సాహు గారపాటి, చిరంజీవి తనయ సుస్మిత సంయుక్తంగా నిర్మిస్తున్నారు. చిరు.. ఇందులో తన అసలు పేరుతో (శంకర్ వరప్రసాద్ పాత్రలో) నటించనున్నారు. ఇందులో ఇద్దరు కథానాయికలు కనిపించే అవకాశం ఉందని.. ఓ పాత్ర కోసం అదితిరావు హైదరిని సంప్రదించారని సమాచారం. తరువాత వేరే పేర్లు వినిపించాయి. ఇప్పుడు మరో హీరోయిన్ పేరు తెరపైకి వచ్చింది. ఆమెనే కేథరిన్. 2013 నుంచి తెలుగులో అడపాదడపా సినిమాలు చేస్తున్న కేథరిన్.. అల్లు అర్జున్ సరసన రెండు మూవీస్ చేసింది. వీటిలో 'సరైనోడు' ఒకటి. ఇందులో ఎమ్మెల్యే పాత్రలో నటించింది. రీసెంట్ టైంలో బింబిసార, మాచర్ల నియోజకవర్గం, వాల్తేరు వీరయ్య తదితర సినిమాల్లో నటించింది. ఇప్పుడు చిరంజీవి పక్కన హీరోయిన్ గా ఛాన్స్ అంటే కేథరిన్ ని అదృష్టం వరించినట్లే. ప్రస్తుతానికి ఈ విషయం ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. త్వరలో మిగతా హీరోయిన్లతో పాటు ఈమె గురించి టీమ్ ప్రకటిస్తారేమో? వచ్చే ఏడాది సంక్రాంతికి కానుకగా ఈ మూవీ థియేటర్లలో రానుంది. భీమ్స్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేసేందుకు దర్శక, నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

# ప్రభాస్ 'ది రాజా సాబ్' నుంచి లేటెస్ట్ అప్‌డేట్

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్. టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. కొంత మంది తమ వంతు కోసం ఎదురు చూస్తున్నారు. కొంత మంది అడ్వాన్స్‌లు కూడా ఇచ్చేసి ప్రభాస్ సిగ్నల్ కోసం వేచి చూస్తున్నారు. తను ఎప్పుడు సై అంటే అప్పుడు సినిమాలు మొదలు పెట్టాలని భావిస్తున్నారు. రొమాంటిక్ కామెడీ హారర్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ మూవీలో ప్రభాస్ కూడా ఘోస్ట్‌గా కనిపించి అదరగొట్టబోతున్నాడు. తాతగా, మనవడిగా రెండు విభిన్నమైన పాత్రల్లో ప్రభాస్ కనిపించనున్నారు. ఇందులో ప్రభాస్‌కు జోడీగా మాళవికా మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధికుమార్ నటిస్తుండగా కీలక పాత్రలో సంజయ్‌దత్ కనిపించనున్నారు. సమాచారం ప్రకారం, ప్రభాస్ తన పాత్రకు డబ్బింగ్ చెప్పడం ప్రారంభించనున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్ అందుబాటులో ఉన్నంతసేపు అతడికోసం ప్రత్యేకంగా డబ్బింగ్ సెటప్‌ను కూడా ఏర్పాటు చేశారట. ప్రభాస్ మరికొన్ని రోజులు కేటాయిస్తే సినిమా షూటింగ్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తవుతాయని తెలుస్తోంది. అయితే షూటింగ్ ఆలస్యం అవ్వడం.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు పెండింగ్ ఉండడంతో ఈ మూవీ విడుదల తేదీ ఎప్పుడు ప్రకటిస్తారా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.





# "శుభం' హీరోయిన్‌గా శ్రేయ కొంతం

నాని గ్యాంగ్ లీడర్ సినిమాలో చెల్లెలు స్వాతి పాత్రలో నటించిన శ్రియ కొంతం ఇప్పుడు ' శుభం ' తో కథానాయికగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రముఖ నటి సమంత నిర్మించిన 'శుభం' మే 9 న విడుదలైంది ప్రవీణ్ కాండ్రేగుల దర్శకుడు. మార్చి లో వచ్చిన ' 14 డేస్ గర్ల్ ఫ్రెండ్ ఇంట్లో ' లో శ్రియనే నాయిక. శుభం హీరోయిన్ గా రెండవ సినిమా. హైదరాబాద్ కు చెందిన శ్రియ అమెరికా లోని బోస్టన్ యూనివర్సిటీ లో బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ లో బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేసింది. చిత్ర పరిశ్రమలో వ్యాపారవేత్తగా ఎదగాలనేది ఆశయం.గత ఏడాది రాజేంద్ర ప్రసాద్ హరి కథలు వెబ్ సిరీస్ ద్వారా ఓటిటి లోకి ఎంట్రీ ఇచ్చింది. పుస్తకాలు చదవడం రాయడం అంటే ఇష్టం. తరచు లైబ్రరీ కి వెళ్లి గంటల తరబడి పుస్తకాలు చదువుతుంది, డ్రాయింగ్ వేస్తుంది గది నిండా ఆమె గీసిన బొమ్మలు ఉంటాయి. అమ్మ కాస్ట్యూమ్ డిజైనర్, శ్రియ కోసం దుస్తులు డిజైన్ చేస్తుంది. ఖాళీ సమయం దొరికితే విదేశాలకు వెళుతుంది. ఇక నలుపు రంగు అంటే ఇష్టం అంటుంది శ్రియ.

# హైదరాబాద్ రెండు కొత్త ఐటీ పార్క్‌ల ఏర్పాటు

ఐటీ కారిడార్‌లో కొత్తగా ఐటీ పార్క్ ఏర్పాటు కానుంది. ఈ మేరకు సర్కార్ కసరత్తు చేస్తోంది. కంచ గచ్చిబౌలి భూములకు రెండు కిలోమీటర్ల దూరంలో అమెరికన్ కాన్సులేట్‌కు సమీపంలో ఒక కొత్త ఐటీ పార్క్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. దీంతోపాటు మరో పార్క్‌ను కూడా ఏర్పాటు చేసేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. 'ఐటీ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్‌లో పెట్టుబడుల కోసం ప్రముఖ కంపెనీలు ముందుకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైటెక్ సిటీ తరహాలో నగర శివార్లలో కొత్తగా మరో రెండు ఐటీ పార్కులను ఏర్పాటు చేస్తాం. వీటి ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలపై అధికారులు అధ్యయనం చేస్తారు. ఐటీ పార్కుల్లో పనిచేసే ఉద్యోగులకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు రవాణా సౌకర్యాలు కల్పిస్తాం. నగరంలోని నలుమూలల నుంచి ఈ పార్కులకు చేరుకునేలా ఏర్పాట్లు చేస్తాఈ పార్కుల్లో కొత్తగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సాఫ్ట్‌వేర్ కంపెనీలకు అవకాశం కల్పిస్తాం'అని మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. 'పెట్టుబడులతో ముందుకొచ్చే పరిశ్రమలకు భూకేటాయింపులపై ఇప్పటివరకు ప్రత్యేక పాలసీ లేకపోవడంతో పారిశ్రామికవేత్తలు ఇబ్బంది పడుతున్నారు. అందుకే ప్రత్యేక పాలసీని రూపొందించి పెట్టుబడి, కల్పించే ఉద్యోగాల సంఖ్య ఆధారంగా భూమిని కేటాయిస్తాం. కొత్త ఐటీ పార్క్‌నుగోపన్ పల్లి సమీపంలో ఏర్పాటు చేయనున్నారు. గోపన్‌పల్లిలోని సర్వే నంబర్లు 127 నుంచి 173, 263 నుంచి 286 వరకు గల భూముల సరిహద్దులు, మ్యాప్‌లు ఉన్నాయి. ఈ ఐటీ పార్క్ గోపన్‌పల్లి-తెల్లాపూర్ ఔటర్ రింగ్ రోడ్డుకు, గోపన్‌పల్లిలోని విప్రో క్యాంపస్‌కు, తెల్లాపూర్‌కు సమాన దూరంలో ఉండనుంది. గోపన్‌పల్లి ఫ్లైఓవర్‌కు ఇది



కేవలం ఒక కిలోమీటర్ దూరంలోనే ఉండనుంది. రెండు దశాబ్దాల క్రితమే ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూముల వివరాలను సేకరించారు. అయితే.. గోపన్‌పల్లి, గోపన్‌పల్లి తండా, వట్టినాగులపల్లి ప్రాంతాల్లో ఐటీ సంస్థల కార్యకలాపాలు గణనీయంగా పెరగడం, అలాగే అమెరికన్ కాన్సులేట్ కార్యాలయం ఇక్కడ ప్రారంభం కావడంతో ఈ భూములకు ప్రాధాన్యత పెరిగింది. గచ్చిబౌలి, గోపన్‌పల్లి ప్రాంతాల్లో రెండు అత్యాధునిక ఐటీ పార్క్‌లు ఏర్పాటైతే, ఐటీ, అనుబంధ రంగాల కార్యకలాపాలు మరింత ఊపందుకుంటాయని ఉన్నతాధికారులు అంచనా వేస్తున్నారు.

గత కొన్నేళ్లలో గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, వట్టినాగులపల్లి, కోకాపేట, పుప్పాలగూడ ప్రాంతాల్లో ఐటీ కంపెనీలు, గేటెడ్ కమ్యూనిటీల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. గోపన్‌పల్లిలో ఏర్పాటు చేయబోయే కొత్త పార్క్‌లో భారీ సంఖ్యలో ఐటీ సంస్థలు తమ కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉంది. ఈ మేరకు రెవెన్యూ అధికారులు 439.15 ఎకరాలలో మరోసారి సర్వే నిర్వహించి సరిహద్దులను ఖరారు చేసిన వెంటనే ఐటీ పార్క్ నోటిఫికేషన్, తదుపరి పనులు ప్రారంభమవుతాయి. మరోవైపు.. తెలంగాణ రాష్ట్రం భారీ ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందడానికి సిద్ధమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'ఫ్యూచర్ సిటీ'లో భాగంగా ఏకంగా వెయ్యి ఎకరాల్లో అత్యాధునిక ఎలక్ట్రానిక్ సిటీ (ఈ-సిటీ)ని ఏర్పాటు చేయనున్నట్లు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో పెట్టుబడులు పెట్టడానికి తైవాన్‌కు చెందిన ప్రముఖ టెలికాం ఉత్పత్తుల సంస్థ సిరా నెట్‌వర్క్స్, తెలంగాణకు చెందిన ఎల్‌సీజీసీ రెజల్యూట్ గ్రూప్ సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ రెండు కంపెనీలు కలిసి దాదాపు రూ. 300 కోట్ల భారీ పెట్టుబడిని పెట్టడానికి ముందుకు వచ్చాయన్నారు. హైదరాబాద్‌లో రూ.100 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన డ్యూ సాఫ్ట్ వేర్ కంపెనీకి ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా సహకరిస్తాం'అని శ్రీధర్‌బాబు వివరించారు. కార్యక్రమంలో సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ డా.విష్ణువర్ధన్‌రెడ్డి, టీజీఐఐసీ సీఈవో మధుసూదన్, 'డ్యూ'వెంచర్స్ ప్రెసిడెంట్ సురేశ్, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'ట్రంప్' హౌసింగ్ ప్రాజెక్ట్...




'ట్రంప్' బ్రాండ్ కింద గురుగ్రామ్‌లో అల్ట్రా లగ్జరీ రెసిడెన్షియల్ ప్లాజెక్ట్ నిర్మించనున్నట్లు రియల్టీ సంస్థలు ఎం3ఎం గ్రూప్ సంస్థ స్మార్ట్‌వరల్డ్ డెవలపర్స్, ట్రైబెకా డెవలపర్స్ వెల్లడించాయి. దీనిపై రూ. 2,200 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు తెలిపాయి. ఈ ప్రాజెక్టులో 12 లక్షల చ.అ.లతో 288 యూనిట్లను విక్రయించనున్నారు. ఇది అయిదేళ్లలో పూర్తవుతుందని, సుమారు రూ. 3,500 కోట్ల ఆదాయం రావచ్చని అంచనా వేస్తున్నట్లు స్మార్ట్‌వరల్డ్ డెవలపర్స్ సహ వ్యవస్థాపకుడు పంజ్ బన్సల్ తెలిపారు. చ.అ.కు రూ. 27,000 రేటుతో, ఒక్కొక్క అపార్ట్‌మెంట్ ధర రూ. 8 కోట్ల నుంచి రూ. 12 కోట్ల వరకు ఉంటుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బ్రాండ్‌కి ఆ దేశం వెలుపల భారత్ అతి పెద్ద రియల్టీ మార్కెట్‌గా మారింది. భారత్‌లో ట్రంప్ బ్రాండ్‌కి ట్రైబెకా డెవలపర్స్ సంస్థ అధికారిక ప్రతినిధిగా వ్యవహరిస్తోంది. ట్రంప్ ఈ ఏడాది జనవరిలో అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టగా, ఈ ఒప్పందం 6-8 నెలల క్రితమే కుదిరినట్లు ట్రైబెకా తెలిపింది.

# ONLY 2 MINUTES FROM BALANAGAR METRO STATION

ASBL LANDMARK
The Great Upgrade

Stay ahead of the traffic with effortless connectivity across the city

₹2.4 Cr
ONWARDS

## Nearby Hospitals

- Landmark Hospital
- Aster Prime Hospital
- Rainbow Children's Hospital
- Yashoda Hospital
- KIMS Hospital
- and many more




5+ Schools

8+ IT Parks

11+ Entertainment Zones

1 min from Lakeshore Mall

2 mins from Balanagar Metro Station

20 mins from Hitech City

50 mins from Airport

080 452 48944
asbl.in/landmark

TG RERA: P02200008770

# DIFFERENT ZONES FOR DIFFERENT NEEDS

52000 sq. ft. of indoor amenities
& even more outdoors

ASBL LANDMARK
The Great Upgrade



## Sports Zone

For the fitness enthusiast in you, we offer multiple fitness studios, including yoga, Zumba, calisthenics, and more.



## Tranquil Zone

Discover peace and serenity at our temple, which is accompanied by a cultural worksho space to celebrate traditional art forms.



## Kids Zone

Where they grow as they play with a Panchatantra-themed play area that's fully padded for extra safety & more features



## Practical Luxury Zone

Convenience at your doorstep, featuring a co-working space, a clinic with physiotherapy, a laundry room, and more.

Scan this QR to enjoy the great upgrade!

₹2.4 Cr
ONWARDS

080 452 48944
asbl.in/landmark

TG RERA: P02200008770 | Building Permit No:

